ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/



## గోల్నాకలో ఓటు హక్కు వినియోగించుకున్న కాలేరు వెంకటేశ్ దంపతులు

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, నవంబర్ 30:** బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్ ఆయన సతీమణి కాలేరు పద్మ గోల్నాక తులసి నగర్ లోని సెయింట్ పాల్ స్కూల్ లో ఏర్పాటు చేసిన బూతులో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.







### ఎంత మొత్తుకున్నా....

## చెవిటివాడి ముందు శంఖం ఊదినట్టేనా?

### అంబర్ పేటలో గత ఎన్నికల కన్నా 15 శాతం తగ్గిన ఓటింగ్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 30:** ఓటు వేయడానికి ఇంత సోమరితనం ఎందుకు? ఓటు అనేది మన హక్కు. ఓటుపై ప్రతీసారి ఎన్నికల కమిషన్ సైతం ఎంత మొత్తుకున్న ...చెవిటివాడి ముందు శంఖం ఊదినట్టేనా చందంగా మారింది... ?గ్రామీణ నియోజకవర్గాల్లో ఓటర్లు పోటెత్తితే.. పట్టణ నియోజకవర్గాల్లో పోలింగ్ అంతంతమాత్రంగా ఉంది. హైదరాబాద్ లో అయితే మరీ దారుణంగా ఉంది. అందులో అంబర్ పేట కూడా ఉంది. చదువుకున్నవాళ్లు, తెలివైనవాళ్లు, డబ్బున్నవాళ్లు ఎక్కువగా ఉండే హైదరాబాద్ లో ఓటు చైతన్యం మాత్రం ఉండటం లేదు. హాలిడే ఇచ్చినా, అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసినా.. గ్రేటర్ ఓటర్లు మాత్రం గడప దాటడం లేదు. చదువుకున్నవారిని విజ్ఞులుగా భావిస్తారు. కానీ ఓటు వేసే విషయంలో హైదరాబాదీల విజ్ఞత ప్రతిసారీ ప్రశ్నార్థకంగా మారుతోంది. తెలంగాణలో ఓటర్లు పోలింగ్ బూతులకు తరలి వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గత 2018 ఎన్నికల్లో అంబర్ పేట అసెంబ్లీ నియోజకవర్గంలో 56 .69 శాతం నమోదు కాగా ఈ సారి 40.69 శాతానికి పడి పోయింది.

### నో డౌట్.. ఇట్స్ క్లియర్...

# అంబర్ పేట అంతా పింక్ వేవే

### నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, నవంబర్ 30:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా అంబర్ పేట నియోజకవర్గంలో ఓటింగ్ ప్రశాంతంగా ముగిసింది. నియోజకవర్గంలో 236 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించగా 40.69 శాతం పోలింగ్ నమోదయింది. నిబంధనల ప్రకారం గురువారం ఉదయం 5.30 గంటలకు ఎన్నికల అధికారులు ఆయా పార్టీల ఏజెంట్ల ముందు మాక్ పోలింగ్ నిర్వహించి అన్ని క్లియర్ చేసిన అనంతరం ఉదయం 7 గంటలకు పోలింగ్ ను ప్రారంభించారు. నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల అధికారుల పర్యవేక్షణలో పోలీసుల పహార మధ్య ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారు.

**ఎన్ని ఫేక్ ప్రచారాలు చేసిన 'కారే' జోరు**

అంబర్ పేట నియోజవర్గంలో కొన్ని సంస్థలు నిర్వహించిన అంతర్గత ఎగ్జిట్ పోల్స్ లో అంతా పింక్ వేవే నడిచిందని తేలింది. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు బీజేపీ, కాంగ్రెస్ చేసిన ఫేక్ ప్రచారాలు చేసిన కారు జోరే కనిపించినట్లు వెల్లడైంది. అంబర్ పేట, గోల్నాక, బాగ్ అంబర్ పేట డివిజన్లలో బీఆర్ఎస్ దాదాపు క్లీన్ స్వీప్ చేయగా కాచిగూడ, నల్లకుంట డివిజన్ల పరిధిలోకి కొన్ని పోలింగ్ బూతులతో బీజేపీ, కాంగ్రెస్ స్వల్ప ఆధిక్యత సాధించినట్లు తేలింది. అయితే బీఆర్ఎస్ ఊహించినంత మెజార్టీ రాక పోయినా గెలుపు మాత్రం ఖాయమైనట్లు తేలింది. పోలింగ్ శాతం తక్కువ శాతం నమోదైన బీఆర్ఎస్ గెలుపు పట్ల గులాబీ శ్రేణులు విశ్వాసంతో ఉన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించడానికి అనేక ఫేక్ సర్వేలు వస్తుంటాయని, గత ఎన్నికల్లోనూ ఇలానే జరిగిందని చెప్పుకుంటున్నారు..



గోల్నాక తులసీనగర్ కాలనీ ఎన్నికల బూతులో భారులు తీరిన ఓటర్లు

# రాష్ట్రంలో ఎగ్జిట్ పోల్స్‌లో హస్తానిదే హవా

### క్లియర్ మెజార్టీ ఇచ్చేసిన సర్వేలు... • అధికార బీఆర్ఎస్ కు రెండో స్థానమట..

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 30:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. నిన్న ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం 5 గంటలకు ముగిసింది. 5 గంటల సమయానికి క్యూలైన్లలో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. ఇక, పోలింగ్ ముగిసిన నేపథ్యంలో ఎగ్జిట్ పోల్స్ వెల్లడయ్యాయి. దాదాపు తెలంగాణలో సర్వేలన్నీ కాంగ్రెస్ పార్టీకే మొగ్గుచూపుతుండడం విశేషం. అధికార బీఆర్ఎస్ రెండో స్థానంతో సరిపెట్టుకోగా, బీజేపీ కంటే ఇతరులకే ఎక్కువ సీట్లు వస్తాయని ఎగ్జిట్ పోల్స్ చెబుతున్నాయి. ఇక ఏ ఎగ్జిట్ పోల్ సర్వే కూడా జనసేన పార్టీ ఊసు ఎత్తలేదు.





**వివిధ ఎగ్జిట్ పోల్స్ వివరాలు...**

**తెలంగాణలో మొత్తం అసెంబ్లీ స్థానాల సంఖ్య- 119**

**ఆరా ఎగ్జిట్ పోల్ సర్వే...**

కాంగ్రెస్- 58 నుంచి 67 స్థానాలు
బీఆర్ఎస్- 41 నుంచి 49 స్థానాలు
బీజేపీ- 5 నుంచి 7 స్థానాలు
ఇతరులు- 7 నుంచి 9 స్థానాలు

**చాణక్య స్ట్రాటజీస్ ఎగ్జిట్ పోల్స్...**

కాంగ్రెస్- 67 నుంచి 78 స్థానాలు
బీఆర్ఎస్- 22 నుంచి 31 స్థానాలు
బీజేపీ- 6 నుంచి 9 స్థానాలు
ఎంఐఎం- 6 నుంచి 7 స్థానాలు

**సీ-ప్యాక్ ఎగ్జిట్ పోల్స్...**

కాంగ్రెస్- 65 స్థానాలు
బీఆర్ఎస్- 41 స్థానాలు
బీజేపీ- 4 స్థానాలు
ఇతరులు- 9 స్థానాలు

**సీఎన్ఎన్ న్యూస్-18 ఎగ్జిట్ పోల్స్...**

కాంగ్రెస్-56 స్థానాలు
బీఆర్ఎస్- 48 స్థానాలు
బీజేపీ- 10 స్థానాలు
ఇతరులు- 5 స్థానాలు

**పోల్ ట్రెండ్స్ అండ్ స్ట్రాటజీస్ ఎగ్జిట్ పోల్స్...**

కాంగ్రెస్- 65 నుంచి 68 స్థానాలు
బీఆర్ఎస్- 35 నుంచి 40 స్థానాలు
బీజేపీ- 7 నుంచి 10 స్థానాలు
ఇతరులు- 6 నుంచి 9 స్థానాలు

**జన్ కీ బాత్ ఎగ్జిట్ పోల్స్...**

కాంగ్రెస్- 48 నుంచి 64 స్థానాలు
బీఆర్ఎస్- 40 నుంచి 55 స్థానాలు
బీజేపీ- 7 నుంచి 13 స్థానాలు
ఎంఐఎం- 4 నుంచి 7 స్థానాలు





## 2018లోనూ ఎగ్జిట్ పోల్స్ ఇలాగే చెప్పాయి: కేటీఆర్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 30:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసిన అనంతరం ఎగ్జిట్ పోల్స్ తెరపైకి వచ్చాయి. అధికార బీఆర్ఎస్ పార్టీకి రెండో స్థానమేనని, కాంగ్రెస్ పార్టీకే ఓటర్ల ఆదరణ లభించిందని ఆయా సర్వేలు వెల్లడించాయి. కాగా, పోలింగ్ సరళిపై తెలంగాణ మంత్రి కేటీఆర్ మీడియా సమావేశం నిర్వహించారు. 2018లోనూ ఎగ్జిట్ పోల్స్ ఇలాగే చెప్పాయని, కానీ గెలిచింది తామేనని వెల్లడించారు. ఆ సమయంలో ఒక్క సంస్థ మాత్రమే సరైన ఫలితాన్ని అంచనా వేసిందని చెప్పారు. ఈ సందర్భంగా ఆనాటి ఎగ్జిట్ పోల్స్ వివరాలను మీడియాకు ప్రదర్శించారు.

ఎగ్జిట్ పోల్స్ కంటే తాము ప్రజలనే నమ్ముతామని కేటీఆర్ అన్నారు. తన అంచనా ప్రకారం బీఆర్ఎస్ కు 88 సీట్లు వస్తాయని భావించానని, కానీ కొన్ని ఆటంకాలు రావడంతో 70 ప్లస్ స్థానాలు పక్కాగా వచ్చే అవకాశాలున్నాయని చెప్పారు. 70 సీట్లు మాత్రం ఖాయమని, ఆపైన ఎన్ని వస్తాయో చెప్పలేనని అన్నారు. ఈ విషయం డిసెంబరు 3 నాడు అందరూ చూస్తారని తెలిపారు. "మా నాయకులకు, మా కార్యకర్తలకు నేను చెప్పేది ఏంటంటే... ఈ ఎగ్జిట్ పోల్స్ ను చూసి కంగారు పడవద్దు. గత ఎన్నికల సమయంలోనూ కొన్ని సంస్థలు ఇలాంటి ఎగ్జిట్ పోల్స్ సర్వేలను వెల్లడించాయి. కానీ ఇవాళ ఆ సంస్థల పేర్లు చెబితే మీడియా సమావేశంలో ఉన్న కొందరు రిపోర్టర్లు బాధపడతారు. మరి, డిసెంబరు 3న ఫలితాలు వచ్చాక, తప్పుడు ఎగ్జిట్ పోల్స్ ఇచ్చినందుకు క్షమాపణలు చెబుతారా? అయినా, ఎగ్జిట్ పోల్స్ సర్వేలు మాకు వ్యతిరేకంగా ఉండడం ఇదేమీ కొత్త కాదు. కొన్ని జాతీయ సంస్థలు, మరికొన్ని సంస్థలు సర్వే నామమాత్రంగా చేస్తాయంతే. ఓ రెండొందల మందిని అడిగి అదే ప్రజాభిప్రాయం అన్నట్టు ఎగ్జిట్ పోల్స్ విడుదల చేస్తుంటాయి.

## ఎన్నికల్లో బీజేపీ శక్తిమేరకు సమర్థవంతంగా పని చేసింది

### కిషన్ రెడ్డి




**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 30:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చాలా సమర్థవంతంగా పని చేసిందని, శక్తిమేరకు పని చేశామని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఈ అసెంబ్లీ ఎన్నికల్లో అనేక ప్రాంతాల్లో ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని ఆరోపించారు. ఇంత ఒత్తిడి ఉన్నప్పటికీ పార్టీ కార్యకర్తలు బీజేపీ గెలుపు కోసం ఎంతో కష్టపడ్డారని గుర్తు చేశారు. పార్టీ కోసం మొక్కవోని ధైర్యంతో పని చేసిన కార్యకర్తలందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ ఆగడాలను బీజేపీ శ్రేణులు సమర్థవంతంగా ఎదుర్కొన్నారని తెలిపారు. బీఆర్ఎస్ గత వారం రోజులుగా అనేక ప్రాంతాల్లో భౌతిక దాడులకు పాల్పడిందని ఆరోపించారు. బీఆర్ఎస్ ఎన్నికలకు ముందు సెంటిమెంట్‌ను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేసిందన్నారు. ఎప్పుడు లేని విధంగా దీక్షా దివస్ అంటూ డ్రామాలు ఆడారన్నారు. దీక్షా దివస్ పేరుతో నిబంధనలు ఉల్లంఘించారన్నారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించాయన్నారు. ఈ రెండు పార్టీలు కలిసి బీజేపీ శ్రేణులపై దాడి చేశాయని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో బీజేపీ చాలా సమర్థవంతంగా, మాకున్న శక్తిమేరకు పని చేశామని, మంచి ఫలితాలు వస్తాయని ఆశాభావంతో ఉన్నామన్నారు. పోలింగ్ ఇంకా జరుగుతోందని, కాబట్టి పూర్తి సమాచారం రావాల్సి ఉందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటాపోటీగా డబ్బులు పంపిణీ చేశాయని ఆరోపించారు. యువత పెద్ద ఎత్తున బీజేపీకి మద్దతుగా నిలిచిందన్నారు. నిన్న నాగార్జున సాగర్ వద్ద జరిగిన ఘటన సరికాదన్నారు. ఏపీలో అధికారంలో ఉన్న వైసీపీ, తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ డ్రామాలు ఆడినట్లుగా కనిపిస్తోందన్నారు.

### ఓ పౌరుడిలా నా బాధ్యతను నిర్వర్తించాను : మంత్రి కేటీఆర్



**తెలంగాణ పౌరుడిగా ఓటు హక్కు వినియోగించుకుని తన బాధ్యత నెరవేర్చానని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ మంత్రి కేటీఆర్ అన్నారు. బంజారాహిల్స్ నందినగర్ లో గల ఓ పోలింగ్ బూత్‌లో భార్యతో కలిసి ఓటు వేశారు.**

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 30



**నల్లకుంటలో తమ ఓటు హక్కు వినియోగించుకున్న కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్, బీఆర్ ఎస్ నేత దూసరి శ్రీనివాస్ గౌడ్ ...**

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, నవంబర్ 30

## చింతమడకలో ఓటేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ దంపతులు



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 30:** తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఓటు వేశారు. సిద్దిపేట జిల్లాలోని చింతమడక గ్రామంలో సతీమణి శోభతో కలిసి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం

### టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 30:** తెలంగాణలో పోలింగ్ ముగిశాక వెలువడిన ఎగ్జిట్ పోల్స్‌పై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పారదర్శక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని, కాంగ్రెస్ పార్టీ నేతలు ఈ రోజు నుంచి సంబరాలు చేసుకోవచ్చు. అధికారం శాశ్వతమని కేసీఆర్ నమ్మారని, బీఆర్ఎస్ నేతలది మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని అన్నారు. ఎగ్జిట్ పోల్స్ తప్పయితే డిసెంబర్ 3న క్షమాపణ చెప్తారా? అంటూ బీఆర్ఎస్ నేతలకు రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. ప్రజలంటే బీఆర్ఎస్ నేతలకు చిన్నచూపు అని విమర్శించారు. ప్రజాస్వామ్యంపై నమ్మకం పోయేలా కేసీఆర్ వ్యవహరించారని అన్నారు. కేసీఆర్ మాదిరిగా కాంగ్రెస్ నేతలు నిరంకుశంగా వ్యవహరించబోరని చెప్పారు. ఓడిపోతామని తెలిసినప్పుడు కేసీఆర్ నియోజకవర్గం మారతారన్నారు. బీఆర్ఎస్ పార్టీకి 25కి మించి ఒక్క సీటు కూడా పెరగదని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఏర్పాటు చేయబోయే ప్రభుత్వంలో ప్రజల సమస్యలు చూపించే మీడియాకు స్వేచ్ఛ ఉంటుందని, ప్రభుత్వ పాలనలో విపక్షాలకు విలువ ఉంటుందని హామీ ఇచ్చారు. పారదర్శక ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేస్తుందన్నారు. ఒక్క ఎగ్జిట్ పోల్ కూడా బీఆర్ఎస్‌కు అనుకూలంగా రాలేదని రేవంత్ రెడ్డి అన్నారు. కామారెడ్డిలో ప్రజలు కేసీఆర్‌ను ఓడించబోతున్నారని అన్నారు. ఎగ్జిట్ పోల్స్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ గెలుపు కోసం కార్యకర్తలు తీవ్రంగా శ్రమించారని మెచ్చుకున్నారు. శ్రీకాంతాచారి త్యాగానికి ఎన్నికల తేదీకి ఒక సంబంధం ఉందని, డిసెంబర్ 3న ఫలితాలు వెలువడబోతున్నాయని అన్నారు. ప్రాణ త్యాగం చేయడం ద్వారా శ్రీకాంతాచారి తెలంగాణ ఉద్యమాన్ని మరో ఎత్తుకు తీసుకెళ్లాడని, శ్రీకాంతాచారికి ఘననివాళి అర్పిస్తున్నామని రేవంత్ అన్నారు.

**అంబర్ పేట డివిజన్ లోని ఓ పోలింగ్ బూతులో ఓటరకు స్లిప్ అందజేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్, డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ్ ముదిరాజ్ తదితరులు**

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, నవంబర్ 30



ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/



# మార్కెట్లకు గురువారం కూడా లాభాలే



**ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, నవంబర్ 30:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఈరోజు కూడా లాభాల్లో ముగిశాయి. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 87 పాయింట్లు లాభపడి 66,988కి చేరుకుంది. నిఫ్టీ 37 పాయింట్లు పెరిగి 20,133 వద్ద స్థిరపడింది. ఈ ఉదయం ట్రేడింగ్ ప్రారంభమైనప్పటి నుంచి మార్కెట్లు ఒడిదుడుకులకు గురయ్యాయి. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎగ్జిట్ పోల్స్ వెలువడనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు.బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్:అల్ట్రాటెక్ సిమెంట్ (3.14%), సన్ ఫార్మా (2.19%), భారతి ఎయిర్ టెల్ (1.91%), మహీంద్రా అండ్ మహీంద్రా (1.80%), విప్రో (1.75%). టాప్ లూజర్స్:ఇండస్ ఇండ్ బ్యాంక్ (-1.19%), పవర్ గ్రిడ్ కార్పొరేషన్ (-1.02%), రిలయన్స్ (-1.00%), ఏసియన్ పెయింట్స్ (-0.95%), టాటా మోటార్స్ (-0.83%).

## మధ్యప్రదేశ్‌లో బీజేపీ, కాంగ్రెస్ మధ్య హోరాహోరీ

### - ఎగ్జిట్ పోల్స్ ఏం చెప్పాయంటే?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 30:** మధ్యప్రదేశ్?లో బీజేపీ, కాంగ్రెస్? మధ్య హోరాహోరీ పోటీ తప్పదని ఎగ్జిట్ పోల్స్ స్పష్టం చేస్తున్నాయి. ఇరుపార్టీలు 100 నుంచి 120 స్థానాలు సాధించవచ్చని అంచనా వేస్తున్నాయి.మధ్యప్రదేశ్?లో కాంగ్రెస్, బీజేపీ మధ్య గట్టి పోటీ నెలకొంటుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేస్తున్నాయి.




**జన్?కిబాత్? ఎగ్జిట్ పోల్స్?**

..............................

| పార్టీ | గెలిచే స్థానాలు |
|---|---|
| కాంగ్రెస్? | 100- 123 |
| బీజేపీ | 102 - 125 |
| ఇతరులు | 0 -5 |

పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్స్?

| పార్టీ | గెలిచే స్థానాలు |
|---|---|
| కాంగ్రెస్? | 117 - 139 |
| భాజపా | 91 -113 |
| ఇతరులు | 0 - 8 |

రిపబ్లిక్ టీవీ ఎగ్జిట్ పోల్స్?

| పార్టీ | గెలిచే స్థానాలు |
|---|---|
| కాంగ్రెస్ | 97-107 |
| భాజపా | 118-130 |
| ఇతరులు | 0-2 |

ఇండియా టుడే ఎగ్జిట్ పోల్స్?

| పార్టీ | గెలిచే స్థానాలు |
|---|---|
| కాంగ్రెస్? | 80 |
| బీజేపీ | 138 |
| ఇతరులు | 12 |

సీ ఓటర్? ఎగ్జిట్ పోల్స్?

| పార్టీ | గెలిచే స్థానాలు |
|---|---|
| కాంగ్రెస్? | 92 |
| బీజేపీ | 128 |
| ఇతరులు | 10 |

%జూణూ% ఎగ్జిట్ పోల్స్?

| పార్టీ | గెలిచే స్థానాలు |
|---|---|
| కాంగ్రెస్? | 72 |
| బీజేపీ | 141 |
| ఇతరులు | 17 |

ఏబీపీ-నీల్సన్? ఎగ్జిట్? పోల్స్?

| పార్టీ | గెలిచే స్థానాలు |
|---|---|
| కాంగ్రెస్? | 80 |
| బీజేపీ | 138 |
| ఇతరులు | 12 |

చాణక్య ఎగ్జిట్ పోల్స్

| పార్టీ | గెలిచే స్థానాలు |
|---|---|
| కాంగ్రెస్ | 62 |
| బీజేపీ | 161 |
| ఇతరులు | 7 |

పెరిగిన ఓటింగ్ శాతం!

మధ్యప్రదేశ్? అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ భారీ ఎత్తున జరిగింది. మొత్తం 230 అసెంబ్లీ స్థానాలకు నవంబర్? 14న జరిగిన ఎన్నికల్లో 76.22 శాతం పోలింగ్ నమోదయ్యింది. అంటే, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 74.97 శాతం పోలింగ్ నమోదు అవ్వగా.. తాజా ఎన్నికల్లో 1.25 శాతం అధికంగా పోలింగ్? జరగడం విశేషం.

నువ్వా - నేనా

మధ్యప్రదేశ్?లో గత 20 ఏళ్లలో దాదాపు 18 సంవత్సరాలు పాలించిన బీజేపీ ఇప్పుడు మరోసారి అధికారాన్ని నిలబెట్టుకోవాలని ఆశిస్తోంది. మరోవైపు శివరాజ్? సింగ్ చౌహాన్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని.. కమల్?నాథ్ నేతృత్వంలోని కాంగ్రెస్ ఉవ్విళ్లూరుతోంది.

సెమీ ఫైనల్స్?!

ప్రస్తుతం మధ్యప్రదేశ్, రాజస్థాన్?, ఛత్తీస్?గఢ్?, మిజోరం, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాయి. డిసెంబర్? 3న ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెల్లడికానున్నాయి. మరో నాలుగు నెల్లలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. వీటిని ఈ ఎన్నికలను సెమీ ఫైనల్స్?గా రాజకీయ నిపుణులు భావిస్తున్నారు.

## రూ. 8 కోట్ల విలువైన వెడ్డింగ్ కేక్.. అంత స్పెషల్ ఏందనేగా.?



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 30**: ఒకప్పుడు కేవలం పుట్టిన రోజు, పెళ్లి రోజులకే ఎక్కువగా కేక్‌లు కట్ చేసేవారు. కానీ తర్వాత వివాహ వేడుకల్లోనూ కేక్ కట్ చేయడం కల్చర్ పెరిగింది. పెళ్లిలలో కేక్‌లు కట్ చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇదిలా ఉంటే సాధారణంగా మనకు తెలిసినంత వరకు కేక్ ధర మహా అయితే వేల రూపాయల్లో ఉంటుంది. అయితే రూ. 8 కోట్ల విలువైన కేక్ ఉందంటే నమ్ముతారా.? అవును ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన కేక్‌కు సంబంధించిన వివరాలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి.ప్రపంచంలో అత్యంత ఖరీదైన పేరుగా గాంచిన ఈ కేక్ అరబ్ వధువు ఆకారంలో రూపొందించారు. దుబాయ్‌కి చెందిన డెబ్బీ వింగ్‌హామ్ అనే టీమ్ ఈ కేక్‌ను తయారు చేశారు. వధువు ఆకారంలో ఈ కేక్‌ను రూపొందించారు. అచ్చంగా దుబాయ్ వధువు ఆకారంలో ఈ కేక్‌ను రూపొందించారు. ఈ కేక్‌ను ఏకంగా 182 సెంటీమీటర్ల ఎత్తు, 120 కిలోల బరువుతో రూపొందించారు. ఈ కేక్‌ను తయారు చేయడానికి పది రోజుల సమయం పట్టింది. కేక్ తయారీకి ఏకంగా 1000 కోడిగుడ్లు, 20 కిలోల చాక్లెట్‌ను ఉపయోగించారు. ఇక ఇక్కడితోనే ఆగిపోలేదు.ఈ కేక్‌లో 50 కిలోల లాసీ మిఠాయిను ఉపయోగించారు. అలాగే ఇందులో తినదగిన 3 క్యారెట్ వజ్రాలు, ముత్యాలు కూడా ఉన్నాయి. ఇందులో ఉంచిన వజ్రాలు లక్షల్లో విలువ ఉంది. రైస్ క్రిస్పీ, మోడలింగ్ చాక్లెట్‌తో ఈ కేక్‌ను రూపొందించారు. 20 కిలోల బెల్జియన్ చాక్లెట్‌ను ఉపయోగించారు. దీని ఖరీదు ఎక్కువగా ఉంటుంది. ఇక 50 కిలోల కేక్ ఫాండెంట్, 5వేల హ్యాండ్‌మేడ్ ఫాండెంట్ పువ్వులతోఫీ వెడ్డింగ్ గౌన్‌ను ప్రత్యేకంగా వెడ్డింగ్ గౌన్‌ను తయారు చేశారు.రూ. 8 కోట్ల విలువైన ఈ కేక్‌ను దుబాయ్‌లోని వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో ప్రదర్శనకు ఉంచారు. ఇక డ్రస్‌పై ఉన్న ఉండే ఫ్లవర్స్ సైతం స్వీట్‌తో తయారు చేశారు. 5వేలకిపై గా పూలు, 10000 ముత్యాలు, 110 పౌండ్స్‌తో కేక్ ఫౌండేషన్‌ను రూపొందించారు. ఇక 2లక్షల డాలర్ల విలువైన డైమండ్స్‌ను కేక్‌లో పొందుపరిచారు.

## టీ20 వరల్డ్ కప్-2024 ఫార్మాట్ ఎలా ఉంటుందంటే...!

- వచ్చే ఏడాది టీ20 వరల్డ్ కప్
- అమెరికా, వెస్టిండీస్ సంయుక్త ఆతిథ్యం
- ఈసారి టోర్నీలో 20 జట్లు
- త్వరలోనే షెడ్యూల్ విడుదల




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 30:** వచ్చే ఏడాది వెస్టిండీస్, అమెరికా దేశాల్లో జరిగే టీ20 వరల్డ్ కప్ లో పాల్గొనే జట్లపై స్పష్టత వచ్చింది. క్వాలిఫయింగ్ టోర్నీలన్నీ ముగిసిన అనంతరం... మొత్తం 20 జట్లతో జాబితాను ఐసీసీ విడుదల చేసింది. ఈ టోర్నీలో ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, టీమిండియా, న్యూజిలాండ్, పాకిస్థాన్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, నెదర్లాండ్స్ జట్లు టీ20 వరల్డ్ కప్ కు నేరుగా క్వాలిఫై కాగా... మెరుగైన ర్యాంకింగ్స్ ఆధారంగా ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్ జట్లు అవకాశం దక్కించుకున్నాయి. అమెరికాస్ క్వాలిఫయింగ్ టోర్నీ నుంచి కెనడా... ఆసియా క్వాలిఫయింగ్ టోర్నీ నుంచి నేపాల్, ఒమన్... తూర్పు ఆసియా-పసిఫిక్ దేశాల క్వాలిఫయింగ్ టోర్నీ నుంచి పాపువా న్యూ గినియా... యూరప్ క్వాలిఫయింగ్ టోర్నీ నుంచి ఐర్లాండ్, స్కాట్లాండ్... ఆఫ్రికా క్వాలిఫయింగ్ టోర్నీ నుంచి నమీబియా, ఉగాండా దేశాలు టోర్నీకి అర్హత సాధించాయి. ఈసారి పెద్ద సంఖ్యలో టీమ్ లు ఆడుతుండడంతో టోర్నీ ఫార్మాట్ ఎలా ఉంటుందన్న దానిపై క్రికెట్ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.

టోర్నీ ఫార్మాట్ వివరాలు...

ఈసారి టీ20 వరల్డ్ కప్ లో ఆడే మొత్తం జట్ల సంఖ్య... 20

ఈ జట్లను 4 గ్రూపులుగా విభజిస్తారు. ఒక్కో గ్రూపులో ఐదు జట్లు ఉంటాయి

ఈ నాలుగు గ్రూపుల్లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సూపర్-8 దశకు అర్హత సాధిస్తాయి

ఈ 8 జట్లను రెండు గ్రూపులుగా విభజిస్తారు

ఈ సూపర్-8 దశలో ఒక్కో గ్రూపు నుంచి రెండు జట్లు సెమీఫైనల్స్ కు అర్హత సాధిస్తాయి.

ఇలా సెమీఫైనల్స్ కు చేరే నాలుగు జట్ల నుంచి రెండు టీమ్ లు ఫైనల్ లో అడుగుపెడతాయి.

## ఇద్దరు పెండ్లాలు, ఆరుగురు లవర్లు... తొమ్మిది మంది పిల్లలు...

### మస్త్ ఎంజాయ్ లగ్జరీ లైఫ్... అయితే... ?



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 30:** అతి సర్వత్రా వర్జయేత్ అన్నారు పెద్దలు.. మన ఆర్థిక స్తోమతకు, శక్తికి మించి భారాన్ని మోయాలంటే అది కూడా లగ్జరీ లైఫ్ ను లీడ్ చేయాలనుకుంటే ఎక్కువగా మోసం చేయడానికి తద్వారా బాగా సంపాదించానికి కొందరు అలవాటు పడతారు. అలా ఆరవ తరగతి చదువుతూ మానేసిన ఓ వ్యక్తి నేరాలుమోసాలు చేస్తూ జీవించడానికి అలవాటు పడ్డాడు. ఎందుకంటే ఇతను ఇద్దరు భార్యలు.. తొమ్మిది మంది పిల్లల సహా ఆరుగురు ప్రియురాలిని పోషిచాల్సి వచ్చింది మరి. సోషల్ మీడియా స్టార్ అజీత్ మౌర్య (41) తన భార్యలతో కలిసి సముద్ర తీరంలో న్యూఇయర్ వేడుకలను జరుపుకునేందుకు ప్లాన్ చేస్తున్నాడు.విమానంలో వెళ్లేందుకు ట్రిప్ ప్లాన్ చేస్తూ హోటల్‌లో భోజనం చేస్తున్నాడు అజీత్ మౌర్య. అయితే బుధవారం సరోజినీనగర్ పోలీసులు అతడిని అరెస్ట్ చేయడంతో అతని ప్లాన్ ఫ్లాప్ అయింది. ఆరవ తరగతి డ్రాపౌట్ అయిన అజీత్, ఇద్దరు భార్యలు, తొమ్మిది మంది పిల్లలతో పాటు ఆరుగురు ప్రియురాళ్లను పోషించాలి కనుక తాను నేరాలు చేస్తున్నానని పోలీసులకు చెప్పి షాక్ ఇచ్చాడు.అజీత్ మౌర్య సోషల్ మీడియా సైట్లలో రీల్స్ చేస్తాడు. ఎన్నో మోసాలు చేసిన అజీత్ తొమ్మిది క్రిమినల్ కేసుల్లో నేరస్తుడు. స్కీమ్‌ల వంటి నకిలీ ఫ్లోటింగ్ పోంజీలను అమలు చేయడం, నకిలీ భారతీయ కరెన్సీ నోట్లను చెలామణి చేయడం, బీమా పథకాలతో ప్రజలను మోసం చేయడం సహా అనేక ఇతర కేసులు ఉన్నాయి. ధర్మేంద్ర కుమార్ ఎఫ్ఐఆర్ దాఖలు చేసిన తర్వాత పోలీసులు నిందితుడి గురించి విచారణ చేపట్టారు. కొంత మంది వ్యక్తులకు డబ్బు రెట్టింపు పేరుతో రూ. 3 లక్షలు మోసం చేశాడని ఆరోపించారు. ముంబై లో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో ఫాల్స్ సీలింగ్ తయారీలో అజీత్ విఫలమవడంతో మోసాలు చేయడం మొదలు పెట్టాడని ఎస్‌హెచ్‌వో సరోజినీనగర్ శైలేంద్ర గిరి తెలిపారు. "ముంబైలో అతను 2000లో సంగీత (40)ని వివాహం చేసుకున్నాడు. సంగీతకు అజీత్ దంపతులకు ఏడుగురు పిల్లలు. 2010లో ఉద్యోగం పోగొట్టుకున్నాడు. దీంతో భార్య పిల్లల్తో గోండాలోని తన గ్రామానికి తిరిగి వచ్చాడు. అయితే ఇక్కడ కూడా అతనికి మంచి ఉద్యోగం దొరకలేదు అని పోలీసులు చెప్పారు. ఆ తర్వాత, అతను నేరాలు చేయడం మొదలు పెట్టాడు. 2016లో దొంగతనం, ఆక్రమణలపై గోండాలో అతనిపై మొదటి కేసు నమోదు అయింది. అలా మొదలైన నేర చరిత్ర.. అజీత్ మళ్ళీ వెనుదిరిగి చూడలేదు."రెండేళ్ల తర్వాత సుశీల (30) అనే యువతితో పరిచయం ఏర్పడింది.. మోసం చేయడానికి కొత్త మార్గాలను ఎంచుకున్నాడు. నకిలీ కరెన్సీ నోట్లను చలామణి చేయడం, స్కీమ్‌ల వంటి ఫ్లోటింగ్ పోంజీలను ప్రారంభించాడు.. అని సీనియర్ క్రైమ్ బ్రాంచ్ సిబ్బంది తెలిపారు. తర్వాత ఈ ఇద్దరు.. మరికొందరితో కలిసి నేరాల సంఖ్యను పెంచారు. 2019లో అజీత్ సుశీలను పెళ్లాడాడు. అప్పటి నుంచి అజీత్ .. రాజులా జీవించడం ప్రారంభించాడు.. సుశీల ఇద్దరు పిల్లలకు జన్మనిచ్చింది.కాలక్రమంలో అజీత్ రెండు ఇళ్లను నిర్మించాడు. ఒకటి మొదటి భార్య సంగీత నివాసం.. మరొకటి సుశీల ఆమె పిల్లల కోసం. అయినప్పటికీ అజీత్ అద్దెకు తీసుకున్న ఇంట్లోనే నివసిస్తున్న విషయం పోలీసుల విచారణలో వెల్లడైంది. అజీత్ తన భార్యలిద్దరికి విలాసవంతమైన జీవితాన్నికల్పిస్తున్నాడు. తాను నేరాలతో 'దోపిడీ' చేసిన డబ్బులను ఇద్దరి భార్యలకు సమానంగా పంపిణీ చేస్తాడు.పోలీసులు అతని కాల్ డేటా ఆధారంగా అజీత్‌కు ఆరుగురు ప్రియురాళ్లు ఉన్నారని.. వారిని దూర ప్రయాణాలకు తీసుకెళ్లేవాడని గుర్తించారు. యువతులను అజీత్ తన సోషల్ మీడియా ద్వారా ఆకర్షించి వారిని తన వలలో వేసుకునేవాడని పోలీసులు చెప్పారు

## తల్లి మృతదేహం వద్దే ఏడాదిగా నివసించిన అక్కాచెల్లెళ్లు

### తర్వాత ఏం జరిగిందంటే?




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 30:** మరణించిన తల్లి మృతదేహం వద్దే అక్కాచెల్లెళ్లు ఏడాదిగా నివసించారు.గత వారం రోజులుగా వారు ఇంటి నుంచి బయటకు రాలేదు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. లంక ప్రాంతమైన సమేంఘట్‌లోని మదర్వాలో నివాసిస్తున్న 52 ఏళ్ల ఉషా త్రిపాఠి అనారోగ్యంతో గత ఏడాది డిసెంబర్‌లో మరణించింది. ఆమె భర్త రెండేళ్ల కిందటే ఇంటిని వీడి వెళ్లిపోయాడు. ఇద్దరు కుమార్తెలైన 27 ఏళ్ల పల్లవి త్రిపాఠి, 18 ఏళ్ల వైష్విక్ త్రిపాఠి చనిపోయిన తల్లి మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించలేదు. తల్లి మృతదేహాన్ని ఒక గదిలో ఉంచారు. శిథిలమైన తల్లి శవం పక్కనే ఏడాదిగా నివసిస్తున్నారు.కాగా, అక్కాచెల్లెళ్లు గత వారం రోజులుగా ఇంటి నుంచి బయటకు రాలేదు. వారి ఇంటి తలుపులు మూసి ఉన్నాయి. గమనించిన స్థానికులు ఏదో జరిగి ఉంటుందని అనుమానించారు. పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకున్నారు. తలుపులు బద్ధలుకొట్టి లోనికి వెళ్లి చూశారు. శిథిలావస్థకు చేరిన తల్లి మృతదేహం వద్ద పల్లవి, వైష్విక్ కూర్చొని ఉండటాన్ని గమనించారు. వారిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు.

## భారత్‌కు మరిన్ని యుద్ధ విమానాలు.. భారీ డీల్‌కు ఓకే చెప్పిన డిఫెన్స్ ప్యానెల్




**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ , నవంబర్ 30:** మరిన్ని యుద్ధ విమానాలను భారత్ సమకూర్చుకోనున్నది. దీనికి సంబంధించిన భారీ డీల్‌కు డిఫెన్స్ ప్యానెల్ ఓకే చెప్పింది. భారత వైమానిక దళం (ఐఏఎఫ్) కోసం 97 తేజస్ లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్‌ల కొనుగోలుకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ గురువారం ఆమోదం తెలిపింది. అలాగే మరిన్ని యుద్ధ విమానాలు పొందేందుకు లైన్ క్లియర్ చేసింది. 156 ప్రచండ్ యుద్ధ హెలికాప్టర్ల కొనుగోలుకు కూడా అనుమతించింది. వీటిలో 90 హెలికాప్టర్లు ఆర్మీకి, 66 హెలికాప్టర్లు ఐఏఎఫ్‌కు కేటాయించనున్నారు.కాగా, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఏఎఫ్)కు చెందిన ఎస్‌యూ-30 ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ అప్‌గ్రేడ్ ప్రోగ్రామ్‌కు కూడా డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. దేశీయంగా తయారు చేస్తున్న తేజస్ విమానాలు, ప్రచండ్ హెలికాప్టర్ల డీల్ విలువ రూ.1.1 లక్షల కోట్లు అని రక్షణ మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. తేజస్ మార్క్-1ఏ ఫైటర్ జెట్ 65 శాతానికి పైగా స్వదేశీ భాగాలతో దేశీయంగా రూపొందించి అభివృద్ధి చేసిన యుద్ధ విమానమని పేర్కొన్నాయి.

## ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు పిటిషన్ పై విచారణను వాయిదా వేసిన సుప్రీంకోర్టు



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ , నవంబర్ 30:** ఏపీ ఫైబర్ నెట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ పై ఈరోజు సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ పిటిషన్ ను జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా ఎం. త్రివేదీల ధర్మాసనం విచారించింది. తదుపరి విచారణను డిసెంబర్ 12వ తేదీకి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. 12వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు పిటిషన్ ను విచారిస్తామని... అంతవరకు చంద్రబాబుపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది.మరోవైపు ఈ పిటిషన్ పై విచారణ ఈ నెల 9, గత నెల 13, 17, 20వ తేదీల్లో జరిగింది. అయితే, స్కిల్ కేసులో చంద్రబాబు క్వాష్ పిటిషన్ పై తీర్పు వచ్చిన తర్వాత ఈ పిటిషన్ ను పరిశీలిస్తామని ధర్మాసనం ఇంతకు ముందే తెలిపింది. క్వాష్ పిటిషన్ పై తీర్పు వెలువడకపోవడంతో విచారణను మరోసారి వాయిదా వేసింది.

## ఛత్తీస్‌ఘఢ్‌లో విజయం ఎవరిదంటే..!



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 30:** ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠ నెలకొనగా ఎగ్జిట్ పోల్స్ అంచనాలు సైతం హోరాహోరీ పోరు నెలకొందనే సంకేతాలు పంపాయి. బీజేపీ, కాంగ్రెస్ ముఖాముఖి తలపడిన మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘఢ్, రాజస్థాన్‌లో ఇరు పార్టీల మధ్య ఓట్లు, సీట్ల మధ్య తేడా స్వల్పంగా ఉండటంతో ఇతరులు కీలక పాత్ర పోషించనున్నారు.ఇక ఇండియా టుడే ఎగ్జిట్ పోల్స్ పరిశీలిస్తే 90 స్థానాలున్న ఛత్తీస్‌ఘఢ్‌లో కాంగ్రెస్‌కు 40 నుంచి 50 స్థానాలు బీజేపీకి 36 నుంచి 46 స్థానాలు దక్కనున్నాయని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. ఇక ఇతరులు 1 నుంచి 5 స్థానాలను గెలుచుకుంటారని ఇండియా టుడే ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి.

**ఛత్తీస్‌ఘఢ్**

కాంగ్రెస్ 40-50
బీజేపీ 36-40
ఇతరులు 1-5

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

# మార్కెట్లకు గురువారం కూడా లాభాలే



**ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, నవంబర్ 30:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఈరోజు కూడా లాభాల్లో ముగిశాయి. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 87 పాయింట్లు లాభపడి 66,988కి చేరుకుంది. నిఫ్టీ 37 పాయింట్లు పెరిగి 20,133 వద్ద స్థిరపడింది. ఈ ఉదయం ట్రేడింగ్ ప్రారంభమైనప్పటి నుంచి మార్కెట్లు ఒడిదుడుకులకు గురయ్యాయి. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎగ్జిట్ పోల్స్ వెలువడనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు.బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్:అల్ట్రాటెక్ సిమెంట్ (3.14%), సన్ ఫార్మా (2.19%), భారతి ఎయిర్ టెల్ (1.91%), మహీంద్రా అండ్ మహీంద్రా (1.80%), విప్రో (1.75%). టాప్ లూజర్స్:ఇండస్ ఇండ్ బ్యాంక్ (-1.19%), పవర్ గ్రిడ్ కార్పొరేషన్ (-1.02%), రిలయన్స్ (-1.00%), ఏసియన్ పెయింట్స్ (-0.95%), టాటా మోటార్స్ (-0.83%).



# మధ్యప్రదేశ్‌లో బీజేపీ, కాంగ్రెస్ మధ్య హోరాహోరీ

## - ఎగ్జిట్ పోల్స్ ఏం చెప్పాయంటే?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 30:** మధ్యప్రదేశ్?లో బీజేపీ, కాంగ్రెస్? మధ్య హోరాహోరీ పోటీ తప్పదని ఎగ్జిట్ పోల్స్ స్పష్టం చేస్తున్నాయి. ఇరుపార్టీలు 100 నుంచి 120 స్థానాలు సాధించవచ్చని అంచనా వేస్తున్నాయి.మధ్యప్రదేశ్?లో కాంగ్రెస్, బీజేపీ మధ్య గట్టి పోటీ నెలకొంటుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేస్తున్నాయి.




### జన్?కిబాత్? ఎగ్జిట్ పోల్స్?

..............................

| పార్టీ | గెలిచే స్థానాలు |
|---|---|
| కాంగ్రెస్? | 100- 123 |
| బీజేపీ | 102 - 125 |
| ఇతరులు | 0 -5 |

పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్స్?

| పార్టీ | గెలిచే స్థానాలు |
|---|---|
| కాంగ్రెస్? | 117 - 139 |
| భాజపా | 91 -113 |
| ఇతరులు | 0 - 8 |

రిపబ్లిక్ టీవీ ఎగ్జిట్ పోల్స్?

| పార్టీ | గెలిచే స్థానాలు |
|---|---|
| కాంగ్రెస్ | 97-107 |
| భాజపా | 118-130 |
| ఇతరులు | 0-2 |

ఇండియా టుడే ఎగ్జిట్ పోల్స్?

| పార్టీ | గెలిచే స్థానాలు |
|---|---|
| కాంగ్రెస్? | 80 |
| బీజేపీ | 138 |
| ఇతరులు | 12 |

సీ ఓటర్? ఎగ్జిట్ పోల్స్?

| పార్టీ | గెలిచే స్థానాలు |
|---|---|
| కాంగ్రెస్? | 92 |
| బీజేపీ | 128 |
| ఇతరులు | 10 |

%జూణూ% ఎగ్జిట్ పోల్స్?

| పార్టీ | గెలిచే స్థానాలు |
|---|---|
| కాంగ్రెస్? | 72 |
| బీజేపీ | 141 |
| ఇతరులు | 17 |

ఏబీపీ-నీల్సన్? ఎగ్జిట్? పోల్స్?

| పార్టీ | గెలిచే స్థానాలు |
|---|---|
| కాంగ్రెస్? | 80 |
| బీజేపీ | 138 |
| ఇతరులు | 12 |

చాణక్య ఎగ్జిట్ పోల్స్

| పార్టీ | గెలిచే స్థానాలు |
|---|---|
| కాంగ్రెస్ | 62 |
| బీజేపీ | 161 |
| ఇతరులు | 7 |

పెరిగిన ఓటింగ్ శాతం!

మధ్యప్రదేశ్? అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ భారీ ఎత్తున జరిగింది. మొత్తం 230 అసెంబ్లీ స్థానాలకు నవంబర్? 14న జరిగిన ఎన్నికల్లో 76.22 శాతం పోలింగ్ నమోదయ్యింది. అంటే, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 74.97 శాతం పోలింగ్ నమోదు అవ్వగా.. తాజా ఎన్నికల్లో 1.25 శాతం అధికంగా పోలింగ్? జరిగడం విశేషం.

నువ్వా - నేనా

మధ్యప్రదేశ్?లో గత 20 ఏళ్లలో దాదాపు 18 సంవత్సరాలు పాలించిన బీజేపీ ఇప్పుడు మరోసారి అధికారాన్ని నిలబెట్టుకోవాలని ఆశిస్తోంది. మరోవైపు శివరాజ్? సింగ్ చౌహాన్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని.. కమల్?నాథ్ నేతృత్వంలోని కాంగ్రెస్ ఉవిళ్లూరుతోంది.

సెమీ ఫైనల్స్?!

ప్రస్తుతం మధ్యప్రదేశ్, రాజస్థాన్?, ఛత్తీస్?గఢ్?, మిజోరం, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాయి. డిసెంబర్? 3న ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెల్లడికానున్నాయి. మరో నాలుగు నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. వీటిని ఈ ఎన్నికలను సెమీ ఫైనల్స్?గా రాజకీయ నిపుణులు భావిస్తున్నారు.

# రూ. 8 కోట్ల విలువైన వెడ్డింగ్ కేక్.. అంత స్పెషల్ ఏందనేగా.?



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 30**: ఒకప్పుడు కేవలం పుట్టిన రోజు, పెళ్లి రోజులకే ఎక్కువగా కేక్‌లు కట్ చేసేవారు. కానీ తర్వాత వివాహ వేడుకల్లోనూ కేక్ కట్ చేయడం కల్చర్ పెరిగింది. పెళ్లిలలో కేక్‌లు కట్ చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇదిలా ఉంటే సాధారణంగా మనకు తెలిసినంత వరకు కేక్ ధర మహా అయితే వేల రూపాయల్లో ఉంటుంది. అయితే రూ. 8 కోట్ల విలువైన కేక్ ఉందంటే నమ్ముతారా.? అవును ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన కేక్‌కు సంబంధించిన వివరాలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి.ప్రపంచంలో అత్యంత ఖరీదైన పేరుగా గాంచిన ఈ కేక్ అరబ్ వధువు ఆకారంలో రూపొందించారు. దుబాయ్‌కి చెందిన డెబ్బీ వింగ్‌హామ్ అనే టీమ్ ఈ కేక్‌ను తయారు చేశారు. వధువు ఆకారంలో ఈ కేక్‌ను రూపొందించారు. అచ్చంగా దుబాయ్ వధువు ఆకారంలో ఈ కేక్‌ను రూపొందించారు. ఈ కేక్‌ను ఏకంగా 182 సెంటీమీటర్ల ఎత్తు, 120 కిలోల బరువుతో రూపొందించారు. ఈ కేక్‌ను తయారు చేయడానికి పది రోజుల సమయం పట్టింది. కేక్ తయారీకి ఏకంగా 1000 కోడిగుడ్లు, 20 కిలోల చాక్లెట్‌ను ఉపయోగించారు. ఇక ఇక్కడితోనే ఆగిపోలేదు.ఈ కేక్‌లో 50 కిలోల లాసీ మిఠాయిను ఉపయోగించారు. అలాగే ఇందులో తినదగిన 3 క్యారెట్ వజ్రాలు, ముత్యాలు కూడా ఉన్నాయి. ఇందులో ఉంచిన వజ్రాలు లక్షల్లో విలువ ఉంది. రైస్ క్రిస్పీ, మోడలింగ్ చాక్లెట్‌తో ఈ కేక్‌ను రూపొందించారు. 20 కిలోల బెల్జియన్ చాక్లెట్‌ను ఉపయోగించారు. దీని ఖరీదు ఎక్కువగా ఉంటుంది. ఇక 50 కిలోల కేక్ ఫాండెంట్, 5వేల హ్యాండ్‌మేడ్ ఫాండెంట్ పువ్వులతోఫీ వెడ్డింగ్ గౌన్‌ను ప్రత్యేకంగా వెడ్డింగ్ గౌన్‌ను తయారు చేశారు.రూ. 8 కోట్ల విలువైన ఈ కేక్‌ను దుబాయ్‌లోని వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో ప్రదర్శనకు ఉంచారు. ఇక డ్రస్‌పై ఉన్న ఉండే ఫ్లవర్స్ సైతం స్వీట్‌తో తయారు చేశారు. 5వేలకిపై గా పూలు, 10000 ముత్యాలు, 110 పౌండ్స్‌తో కేక్ ఫౌండేషన్‌ను రూపొందించారు. ఇక 2లక్షల డాలర్ల విలువైన డైమండ్స్‌ను కేక్‌లో పొందుపరిచారు.

# టీ20 వరల్డ్ కప్-2024 ఫార్మాట్ ఎలా ఉంటుందంటే...!

- వచ్చే ఏడాది టీ20 వరల్డ్ కప్
- అమెరికా, వెస్టిండీస్ సంయుక్త ఆతిథ్యం
- ఈసారి టోర్నీలో 20 జట్లు
- త్వరలోనే షెడ్యూల్ విడుదల




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 30:** వచ్చే ఏడాది వెస్టిండీస్, అమెరికా దేశాల్లో జరిగే టీ20 వరల్డ్ కప్ లో పాల్గొనే జట్లపై స్పష్టత వచ్చింది. క్వాలిఫయింగ్ టోర్నీలన్నీ ముగిసిన అనంతరం... మొత్తం 20 జట్లతో జాబితాను ఐసీసీ విడుదల చేసింది. ఈ టోర్నీలో ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, టీమిండియా, న్యూజిలాండ్, పాకిస్థాన్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, నెదర్లాండ్స్ జట్లు టీ20 వరల్డ్ కప్ కు నేరుగా క్వాలిఫై కాగా... మెరుగైన ర్యాంకింగ్స్ ఆధారంగా ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్ జట్లు అవకాశం దక్కించుకున్నాయి. అమెరికాస్ క్వాలిఫయింగ్ టోర్నీ నుంచి కెనడా... ఆసియా క్వాలిఫయింగ్ టోర్నీ నుంచి నేపాల్, ఒమన్... తూర్పు ఆసియా-పసిఫిక్ దేశాల క్వాలిఫయింగ్ టోర్నీ నుంచి పాపువా న్యూ గినియా... యూరప్ క్వాలిఫయింగ్ టోర్నీ నుంచి ఐర్లాండ్, స్కాట్లాండ్... ఆఫ్రికా క్వాలిఫయింగ్ టోర్నీ నుంచి నమీబియా, ఉగాండా దేశాలు టోర్నీకి అర్హత సాధించాయి. ఈసారి పెద్ద సంఖ్యలో టీమ్ లు ఆడుతుండడంతో టోర్నీ ఫార్మాట్ ఎలా ఉంటుందన్న దానిపై క్రికెట్ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.

టోర్నీ ఫార్మాట్ వివరాలు...

ఈసారి టీ20 వరల్డ్ కప్ లో ఆడే మొత్తం జట్ల సంఖ్య... 20

ఈ జట్లను 4 గ్రూపులుగా విభజిస్తారు. ఒక్కో గ్రూపులో ఐదు జట్లు ఉంటాయి

ఈ నాలుగు గ్రూపుల్లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సూపర్-8 దశకు అర్హత సాధిస్తాయి

ఈ 8 జట్లను రెండు గ్రూపులుగా విభజిస్తారు

ఈ సూపర్-8 దశలో ఒక్కో గ్రూపు నుంచి రెండు జట్లు సెమీఫైనల్స్ కు అర్హత సాధిస్తాయి. ఇలా సెమీఫైనల్స్ కు చేరే నాలుగు జట్ల నుంచి రెండు టీమ్ లు ఫైనల్ లో అడుగుపెడతాయి.

# ఇద్దరు పెండ్లాలు, ఆరుగురు లవర్లు... తొమ్మిది మంది పిల్లలు...

## మస్త్ ఎంజాయ్ లగ్జరీ లైఫ్... అయితే... ?



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 30:** అతి సర్వత్రా వర్జయేత్ అన్నారు పెద్దలు.. మన ఆర్థిక స్తోమతకు, శక్తికి మించి భారాన్ని మోయాలంటే అది కూడా లగ్జరీ లైఫ్ ను లీడ్ చేయాలనుకుంటే ఎక్కువగా మోసం చేయడానికి తద్వారా బాగా సంపాదించానికి కొందరు అలవాటు పడతారు. అలా ఆరవ తరగతి చదువుతూ మానేసిన ఓ వ్యక్తి నేరాలుమోసాలు చేస్తూ జీవించడానికి అలవాటు పడ్డాడు. ఎందుకంటే ఇతను ఇద్దరు భార్యలు.. తొమ్మిది మంది పిల్లల సహా ఆరుగురు ప్రియురాలిని పోషిచాల్సి వచ్చింది మరి. సోషల్ మీడియా స్టార్ అజీత్ మౌర్య (41) తన భార్యలతో కలిసి సముద్ర తీరంలో న్యూఇయర్ వేడుకలను జరుపుకునేందుకు ప్లాన్ చేస్తున్నాడు.విమానంలో వెళ్లేందుకు ట్రిప్ ప్లాన్ చేస్తూ హోటల్‌లో భోజనం చేస్తున్నాడు అజీత్ మౌర్య. అయితే బుధవారం సరోజినీనగర్ పోలీసులు అతడిని అరెస్ట్ చేయడంతో అతని ప్లాన్ ఫ్లాప్ అయింది. ఆరవ తరగతి డ్రాపౌట్ అయిన అజీత్, ఇద్దరు భార్యలు, తొమ్మిది మంది పిల్లలతో పాటు ఆరుగురు ప్రియురాళ్లను పోషించాలి కనుక తాను నేరాలు చేస్తున్నానని పోలీసులకు చెప్పి షాక్ ఇచ్చాడు.అజీత్ మౌర్య సోషల్ మీడియా సైట్లలో రీల్స్ చేస్తాడు. ఎన్నో మోసాలు చేసిన అజిత్ తొమ్మిది క్రిమినల్ కేసుల్లో నేరస్తుడు. స్కీమ్‌ల వంటి నకిలీ ఫ్లోటింగ్ పోంజీలను అమలు చేయడం, నకిలీ భారతీయ కరెన్సీ నోట్లను చెలామణి చేయడం, బీమా పథకాలతో ప్రజలను మోసం చేయడం సహా అనేక ఇతర కేసులు ఉన్నాయి. ధర్మేంద్ర కుమార్ ఎఫ్ఐఆర్ దాఖలు చేసిన తర్వాత పోలీసులు నిందితుడి గురించి విచారణ చేపట్టారు. కొంత మంది వ్యక్తులకు డబ్బు రెట్టింపు పేరుతో రూ. 3 లక్షలు మోసం చేశాడని ఆరోపించారు. ముంబై లో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో ఫాల్స్ సీలింగ్ తయారీలో అజీత్ విఫలమవడంతో మోసాలు చేయడం మొదలు పెట్టాడని ఎస్‌హెచ్‌వో సరోజినీనగర్ శైలేంద్ర గిరి తెలిపారు. "ముంబైలో అతను 2000లో సంగీత (40)ని వివాహం చేసుకున్నాడు. సంగీతకు అజిత్ దంపతులకు ఏడుగురు పిల్లలు. 2010లో ఉద్యోగం పోగొట్టుకున్నాడు. దీంతో భార్య పిల్లల్తో గోండాలోని తన గ్రామానికి తిరిగి వచ్చాడు. అయితే ఇక్కడ కూడా అతనికి మంచి ఉద్యోగం దొరకలేదు అని పోలీసులు చెప్పారు. ఆ తర్వాత, అతను నేరాలు చేయడం మొదలు పెట్టాడు. 2016లో దొంగతనం, ఆక్రమణలపై గోండాలో అతనిపై మొదటి కేసు నమోదు అయింది. అలా మొదలైన నేర చరిత్ర.. అజీత్ మళ్ళీ వెనుదిరిగి చూడలేదు."రెండేళ్ల తర్వాత సుశీల (30) అనే యువతితో పరిచయం ఏర్పడింది.. మోసం చేయడానికి కొత్త మార్గాలను ఎంచుకున్నాడు. నకిలీ కరెన్సీ నోట్లను చలామణి చేయడం, స్కీమ్‌ల వంటి ఫ్లోటింగ్ పోంజీలను ప్రారంభించాడు.. అని సీనియర్ క్రైమ్ బ్రాంచ్ సిబ్బంది తెలిపారు. తర్వాత ఈ ఇద్దరు.. మరికొందరితో కలిసి నేరాల సంఖ్యను పెంచారు. 2019లో అజిత్ సుశీలను పెళ్లాడాడు. అప్పటి నుంచి అజిత్ .. రాజులా జీవించడం ప్రారంభించాడు.. సుశీల ఇద్దరు పిల్లలకు జన్మనిచ్చింది.కాలక్రమంలో అజిత్ రెండు ఇళ్లను నిర్మించాడు. ఒకటి మొదటి భార్య సంగీత నివాసం.. మరొకటి సుశీల ఆమె పిల్లల కోసం. అయినప్పటికీ అజిత్ అద్దెకు తీసుకున్న ఇంట్లోనే నివసిస్తున్న విషయం పోలీసుల విచారణలో వెల్లడైంది. అజీత్ తన భార్యలిద్దరికి విలాసవంతమైన జీవితాన్నికల్పిస్తున్నాడు. తాను నేరాలతో 'దోపిడీ' చేసిన డబ్బులను ఇద్దరి భార్యలకు సమానంగా పంపిణీ చేస్తాడు.పోలీసులు అతని కాల్ డేటా ఆధారంగా అజీత్‌కు ఆరుగురు ప్రియురాళ్లు ఉన్నారని.. వారిని దూర ప్రయాణాలకు తీసుకెళ్లేవాడని గుర్తించారు. యువతులను అజిత్ తన సోషల్ మీడియా ద్వారా ఆకర్షించి వారిని తన వలలో వేసుకునేవాడని పోలీసులు చెప్పారు

# తల్లి మృతదేహం వద్దే ఏడాదిగా నివసించిన అక్కాచెల్లెళ్లు

## తర్వాత ఏం జరిగిందంటే?




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 30:** మరణించిన తల్లి మృతదేహం వద్దే అక్కాచెల్లెళ్లు ఏడాదిగా నివసించారు.గత వారం రోజులుగా వారు ఇంటి నుంచి బయటకు రాలేదు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. లంక ప్రాంతమైన సమేంఘట్‌లోని మదర్వాలో నివాసిస్తున్న 52 ఏళ్ల ఉషా త్రిపాఠి అనారోగ్యంతో గత ఏడాది డిసెంబర్‌లో మరణించింది. ఆమె భర్త రెండేళ్ల కిందటే ఇంటిని వీడి వెళ్లిపోయాడు. ఇద్దరు కుమార్తెలైన 27 ఏళ్ల పల్లవి త్రిపాఠి, 18 ఏళ్ల వైష్విక్ త్రిపాఠి చనిపోయిన తల్లి మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించలేదు. తల్లి మృతదేహాన్ని ఒక గదిలో ఉంచారు. శిథిలమైన తల్లి శవం పక్కనే ఏడాదిగా నివసిస్తున్నారు.కాగా, అక్కాచెల్లెళ్లు గత వారం రోజులుగా ఇంటి నుంచి బయటకు రాలేదు. వారి ఇంటి తలుపులు మూసి ఉన్నాయి. గమనించిన స్థానికులు ఏదో జరిగి ఉంటుందని అనుమానించారు. పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకున్నారు. తలుపులు బద్ధలుకొట్టి లోనికి వెళ్లి చూశారు. శిథిలావస్థకు చేరిన తల్లి మృతదేహం వద్ద పల్లవి, వైష్విక్ కూర్చొని ఉండటాన్ని గమనించారు. వారిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు.

# భారత్‌కు మరిన్ని యుద్ధ విమానాలు.. భారీ డీల్‌కు ఓకే చెప్పిన డిఫెన్స్ ప్యానెల్



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ , నవంబర్ 30:** మరిన్ని యుద్ధ విమానాలను భారత్ సమకూర్చుకోనున్నది. దీనికి సంబంధించిన భారీ డీల్‌కు డిఫెన్స్ ప్యానెల్ ఓకే చెప్పింది. భారత వైమానిక దళం (ఐఏఎఫ్) కోసం 97 తేజస్ లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్‌ల కొనుగోలుకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ గురువారం ఆమోదం తెలిపింది. అలాగే మరిన్ని యుద్ధ విమానాలు పొందేందుకు లైన్ క్లియర్ చేసింది. 156 ప్రచండ్ యుద్ధ హెలికాప్టర్ల కొనుగోలుకు కూడా అనుమతించింది. వీటిలో 90 హెలికాప్టర్లు ఆర్మీకి, 66 హెలికాప్టర్లు ఐఏఎఫ్‌కు కేటాయించనున్నారు.కాగా, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఏఎఫ్)కు చెందిన ఎస్‌యూ-30 ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ అప్‌గ్రేడ్ ప్రోగ్రామ్‌కు కూడా డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. దేశీయంగా తయారు చేస్తున్న తేజస్ విమానాలు, ప్రచండ్ హెలికాప్టర్ల డీల్ విలువ రూ.1.1 లక్షల కోట్లు అని రక్షణ మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. తేజస్ మార్క్-1ఏ ఫైటర్ జెట్ 65 శాతానికి పైగా స్వదేశీ భాగాలతో దేశీయంగా రూపొందించి అభివృద్ధి చేసిన యుద్ధ విమానమని పేర్కొన్నాయి.

# ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు పిటిషన్ పై విచారణను వాయిదా వేసిన సుప్రీంకోర్టు



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ , నవంబర్ 30:** ఏపీ ఫైబర్ నెట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ పై ఈరోజు సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ పిటిషన్ ను జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా ఎం. త్రివేదీల ధర్మాసనం విచారించింది. తదుపరి విచారణను డిసెంబర్ 12వ తేదీకి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. 12వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు పిటిషన్ ను విచారిస్తామని... అంతవరకు చంద్రబాబుపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది.మరోవైపు ఈ పిటిషన్ పై విచారణ ఈ నెల 9, గత నెల 13, 17, 20వ తేదీల్లో జరిగింది. అయితే, స్కిల్ కేసులో చంద్రబాబు క్వాష్ పిటిషన్ పై తీర్పు వచ్చిన తర్వాత ఈ పిటిషన్ ను పరిశీలిస్తామని ధర్మాసనం ఇంతకు ముందే తెలిపింది. క్వాష్ పిటిషన్ పై తీర్పు వెలువడకపోవడంతో విచారణను మరోసారి వాయిదా వేసింది.

# ఛత్తీస్‌ఘఢ్‌లో విజయం ఎవరిదంటే..!



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 30:** ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠ నెలకొనగా ఎగ్జిట్ పోల్స్ అంచనాలు సైతం హోరాహోరీ పోరు నెలకొందనే సంకేతాలు పంపాయి. బీజేపీ, కాంగ్రెస్ ముఖాముఖి తలపడిన మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘఢ్, రాజస్థాన్‌లో ఇరు పార్టీల మధ్య ఓట్లు, సీట్ల మధ్య తేడా స్వల్పంగా ఉండటంతో ఇతరులు కీలక పాత్ర పోషించనున్నారు.ఇక ఇండియా టుడే ఎగ్జిట్ పోల్స్ పరిశీలిస్తే 90 స్థానాలున్న ఛత్తీస్‌ఘఢ్‌లో కాంగ్రెస్‌కు 40 నుంచి 50 స్థానాలు బీజేపీకి 36 నుంచి 46 స్థానాలు దక్కనున్నాయని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. ఇక ఇతరులు 1 నుంచి 5 స్థానాలను గెలుచుకుంటారని ఇండియా టుడే ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి.

**ఛత్తీస్‌ఘఢ్**

| | |
|---|---|
| కాంగ్రెస్ | 40-50 |
| బీజేపీ | 36-40 |
| ఇతరులు | 1-5 |